తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
27 ఆగష్టు 2026
పేజీలు : 8
Follow :

## ప్రతిభకు పదును పెట్టేలా ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీ

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు

**సుల్తానాబాద్,ఆగస్టు 26(జనంసాక్షి) :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. పట్టణం లోని గాంధీనగర్‌లో కోచ్ బొల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ఎన్ఆర్ టేబుల్ టెన్నిస్, చెస్ స్పోర్ట్స్ అకాడమీని బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు కృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ తో కలిసి అకాడమీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచి, ప్రతిభను గుర్తించి సరైన శిక్షణ అందిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందన్నారు. సుల్తానాబాద్ లో టేబుల్ టెన్నిస్, చెస్ క్రీడకు ప్రత్యేకంగా అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీ ద్వారా స్థానిక విద్యార్థులు,యువ క్రీడాకారులకు మెరుగైన శిక్షణ లభించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు కృష్ణ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ మాట్లాడుతూ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు అకాడమీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడలతోపాటు విద్యలోనూ రాణించేలా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. అకాడమీని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో




మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోడం అజయ్, మున్సిపల్ కౌన్సిలర్లు వర ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్బాయి గౌడ్,గరిగే శ్రీనివాస్ నీరుకుళ్ల సర్పంచ్ సతీష్, ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్‌శెట్టి తిరుపతి, పీఈటీ కార్యదర్శి దాసరి రమేష్, కుమార్, కిషోర్, జగిత్యాల టేబుల్ టెన్నిస్ కోచ్ శ్రీకాంత్, కరీంనగర్ టేబుల్ టెన్నిస్ కోచ్ గౌతమ్‌రెడ్డి, పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఇక్బాల్, కోశాధికారి గోపీకృష్ణ,వ్యాయామ ఉపాధ్యాయులు నరేష్,వెంకటేష్, శేఖర్, విద్యార్థులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## కుందనపల్లి అర్బన్ పార్క్‌లో ఘనంగా వన మహోత్సవం..

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ దుద్దిళ్ల శ్రీనుబాబుతో కలిసి పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో కుందనపల్లి అర్బన్ పార్క్‌లో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ , శ్రీనుబాబు మొక్కలు నాటి వన మహోత్సవంలో భాగస్వాములయ్యారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేసినప్పుడే పచ్చని రామగుండం,ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని వారు అన్నారు. వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అటవీ శాఖ అధికారులను అభినందించారు.



## నిష్పక్షపాతంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తి చేయాలి

### ○ సర్ ఫేజ్-2 శిక్షణ తరగతుల్లో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్..

**గోదావరిఖని, జనంసాక్షి :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) ఫేజ్-2 ప్రక్రియలో భాగంగా బుధవారం గోదావరిఖనిలోని ఓ ప్రైవేట్ బంకెట్ హాల్‌లో బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణకు రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, దీపక్‌రాథోడ్, ప్రభాకర్‌రెడ్డి, ఫహీం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ సర్ ఫేజ్-2 ప్రక్రియను అధికారులు,బూత్ స్థాయి సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా, అనర్హులు లేదా మరణించిన వారి వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి సవరణలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా సహకరిం




చాలని కోరారు. దుద్దిళ్ల శ్రీనుబాబు, మాట్లాడుతూ సర్ ఫేజ్-2 శిక్షణలో అందిస్తున్న మార్గదర్శకాలను సిబ్బంది పూర్తిగా అవగాహన చేసుకుని క్షేత్రస్థాయి లో బాధ్యతగా పనిచేయాలని సూచించారు. పారదర్శకంగా,నిష్పక్షపాతంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సుందిళ్ల బ్యారేజీ నుంచి రామగుండం వరకు కరకట్ట నిర్మించాలి..

### - తాహాశీల్దర్‌కు వినతిపత్రంలో కోరిన మద్దెల దినేష్..



**గోదావరిఖని, జనంసాక్షి :** గోదావరి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంగా సుందిళ్ల బ్యారేజీ నుండి రామగుండం వరకు 5కిలో మీటర్ల కరకట్ట నిర్మాణం చేపట్టాలని కోరుతూ తాహసిల్దర్ వినతి పత్రం ఇచ్చామని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. రామగుండం మండలంలోని తహసీల్దర్ ఆఫీస్‌లో దినేష్ వినతిపత్రం ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గోదావరి నది పరివాహక ప్రాంతం ఉందని. భారీ వర్షాలు కురిసిన ప్రతిసారీ వరదల కారణంగా కార్పొరేషన్ పరిధిలోని లిమేడిపల్లి,మల్కాపురం, సప్తగిరి కాలనీ, ఉదయ్ నగర్, రెడ్డి కాలిని, ప్రశాంత్ నగర్, శ్రీనగర్ కాలనీ, గంగానగర్, పవర్‌హౌస్‌కాలనీ వంటి లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటి విడుదల, భారీ వర్షాల వల్ల గోదావరి బ్రిడ్జ్ వద్ద నీటిమట్టం పెరిగి రాకపోకలు నిలిచి పోతోన్నయని,ముంపు ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని,వరద నివారణకు కరకట్ట ఏర్పాటు చేస్తామని గత పాలకులు హామీలు ఇచ్చారని, ఒకసారి రూ.130 కోట్లు,మరోసారి రూ.200 కోట్లు,ఇంకోసారి రూ.400 కోట్లు ఖర్చువుతుందని ప్రకటించడానికే పరిమితమై,ఆ తర్వాత మర్చిపోవడం ముంపు ప్రాంత ప్రజల దురదృష్టకరం అని ఆయన తెలిపారు. కరకట్ట నిర్మాణానికి భూసేకరణ, అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేసి, నిర్మాణం చేపడితే ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడమే కాకుండా, గోదావరి తీర ప్రాంతం సుందరంగా తయారవుతుందని. దీని వల్ల ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కలగడమే కాకుండా పర్యాటకంగా అభివృద్ధి చెంది ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గోదావరి నది పరివాహక ప్రాంతం ఐన సుందిళ్ల బ్యారేజీ నుండి రామగుండం వరకు 5 కి.మీ. కరకట్ట నిర్మాణానికి వెంటనే భూసేకరణ చేపట్టి, సమగ్ర అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించి,కరకట్ట నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అయన ప్రభుత్వన్ని డిమాండ్ కోరారు.

## మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సీపీ



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 26 (జనంసాక్షి) :** ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే పవిత్రమైన మిలాద్-ఉన్-నబీ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్‌లో నిర్వహించిన మిలాద్-ఉన్-నబీ ర్యాలీలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ ప్రపంచానికి ప్రేమ, దయ, కరుణ, సహనం, సోదరభావం వంటి గొప్ప విలువలను బోధించారని తెలిపారు. ఆయన అందించిన సందేశం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. హజ్రత్ మహమ్మద్ ప్రవక్త జీవితం, బోధనల నుంచి స్ఫూర్తి పొందుతూ పరస్పర సామరస్యంతో జీవించాలని పిలుపునిచ్చారు.మతాలు, వర్గాలకు అతీతంగా ప్రజలంతా సోదరభావంతో మెలగాలని, శాంతి, ఐక్యతను కాపాడుతూ దేశ అభివృద్ధి, పురోగతి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. సమాజంలో ప్రేమ, కరుణ, సహనం, మానవతా విలువలను మరింతగా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మిలాద్-ఉన్-నబీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభాగ్యాన్ని నింపాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగను ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వారు కోరారు.

## కేషన్ పల్లిలో వైకుంఠ రథం ప్రారంభం



**ముత్తారం ఆగస్టు 26(జనంసాక్షి )**ముత్తారం మండలం కేషన్ పల్లి గ్రామ ప్రజల చిరకాల అవసరాన్ని గుర్తించి కేషనపల్లికి వైకుంఠ రథం, ఫ్రీజర్ బాక్స్ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సౌకర్యాల ఏర్పాటుకు సహకరించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం ముదిరాజ్, సర్పంచ్ పెగడ తిరుమల-కుమార్ కొబ్బరికాయ కొట్టి వైకుంఠ రథాన్ని ప్రారంభించారు. ఈ సేవలు కేషనపల్లి, పరిసర గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్,గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గంజాయి తాగుతుండగా 18 మంది పట్టుబడ్డారు

బాల్కొండ న్యూస్ 26 ఆగస్టు( జనం సాక్షి)ఈరోజు వరద కాలువ గట్టు పైన కొంతమంది చేరి గంజాయి తాగుతున్నారు అనే సమాచారం మేరకు బాల్కొండ పోలీసువారు అక్కడికి చేరుకోగా అక్కడ 18 మంది గంజాయి తాగుతూ పట్టుబడగా ఒకడు వారికి గంజాయి విక్రయించేందుకు రాగా వారందరినీ పట్టుకొని విచారించగా ఒక వ్యక్తి వద్ద 40 గ్రాముల ఎండు గంజాయి మరియు చిన్న చిన్న ఓఅజూ శ్రీశీఎ కవర్లకి సంబంధించిన ప్యాకెట్ , ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది, మరియు మిగతా 18 మంది అందరికీ గంజాయి తాగే వారిని పట్టుకోవడం జరిగింది. గంజాయి విక్రయించే వ్యక్తిని రిమాండ్ చేసి తరలించి గంజాయి కి బానిస అయినటువంటి మిగతా వారిని డి అడిక్షన్ సెంటర్లకు పంపనున్నాము.వీరందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది.

# ఫిర్యాదులు వెల్లువెత్తినా చర్యలు శూన్యం




**భిక్కనూరు ఆగస్ట్ 26 (జనం సాక్షి):**-భిక్కనూరు మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాల వ్యవహారంపై పలుమార్లు ఫిర్యాదులు వచ్చినప్పటికీ సంబంధిత జిల్లా,మండల స్థాయి అధికారులు స్పందించకపోవడంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అధికారులు మౌనం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ముఖ్యంగా పాఠశాలపై ఫిర్యాదు చేసిన అనంతరం కూడా సంబంధిత మండల విద్యాధికారి పాఠశాల యాజమాన్యంతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి.ఫిర్యాదులు ఎదుర్కొంటున్న సంస్థ యాజమాన్యంతో అధికారిక బాధ్యతలకు విరుద్ధంగా కనిపించే సత్సంబంధాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.అధికారుల ప్రతిష్టకు భంగం ?ప్రభుత్వం తరపున ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిష్పక్షపాతంగా పరిశీలించాల్సిన బాధ్యత కలిగి ఉంటారు.అయితే ఫిర్యాదులు వచ్చినా చర్యలు కనిపించకపోవడం అదే సమయంలో సంబంధిత యాజమాన్యంతో అధికారులు సన్నిహితంగా మెలగుతున్నారనే ఆరోపణలు రావడం అధికార యంత్రాంగం ప్రతిష్టను దెబ్బతీసే పరిస్థితికి దారితీస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వం అంటే భయం లేదా.. ప్రజలు అంటే విలువ లేదా?ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాల్సిన అధికారులు ఫిర్యాదుల విషయంలో ఎందుకు స్పందించడం లేదన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. “ప్రభుత్వానికి భయం లేదా? ప్రజల సమస్యలకు విలువ లేదా?” అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాల్సిన అధికారులు వ్యవహరించే తీరు ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తుందనే చర్చకూడా సాగుతోంది. ఫిర్యాదులపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, సంబంధిత పాఠశాలపై వచ్చిన ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని స్థానికులు కోరుతున్నారు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు ,ఆరోపణల్లో వాస్తవం లేకపోతే అదే విషయాన్ని అధికారికంగా ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (జనం సాక్షి)**జిల్లా కేంద్రంలోని 1వ వార్డులో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆమె మాట్లాడి, ఇళ్ల నిర్మాణం, ప్రభుత్వం అందిస్తున్న సహాయం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాల సొంతింటి కల సాకారం అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా నిలుస్తోందన్నారు. సొంత ఇల్లు లేని అర్హులైన కుటుంబాలకు పక్కా గృహాలను అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజల సంక్షేమంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం నిరంతరం కృషి చేస్తోందని ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ తెలిపారు. వార్డుల్లో ప్రజలకు అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డమీది మహేష్, అంజద్, స్థానిక నాయకులు, ప్రజలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కోడెల సంరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా చర్యలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (జనంసాక్షి)** వేములవాడ రాజన్న ఆలయానికి భక్తులు సమర్పిస్తున్న నిజ కోడెలు, ఆవుల సంరక్షణ కోసం గోశాలను మరింత పటిష్టం చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన గోషాలను పరిశీలించారు. మంగళవారం గోశాలలో ఐదు కోడెలు మృతి చెందిన ఘటనపై,గోశాల నిర్వాహకులు,వ్యాధులు తదితర కారణాల వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారుకనీసం ఏడాది వయసు వచ్చిన తర్వాత కోడెలను సమర్పిస్తే అవి వాతావరణానికి అలవాటు పడి అనారోగ్యానికి గురికాకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు. గోశాలకు కొత్తగా వచ్చే కోడెలను 15 రోజుల పాటు క్వారంటైన్‌లో ఉంచి, వయసు ఆధారంగా గ్రేడింగ్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. చిన్న కోడెలు, పెద్ద కోడెలను వేర్వేరుగా ఉంచేలా ఏర్పాట్లు చేయాలన్నారు.ఒకదానిపై మరొకటి ఎగబడటం, పొడుచుకోవడం వంటి ఘటనలతో గాయాలు కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వర్షాకాలంలో గోశాలలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గోశాలలో కోడెలకు పచ్చిగడ్డి, దాతలు అందించే పశుగ్రాసంతో పాటు అవసరమైన దాణాను నాణ్యతలో రాజీ లేకుండా అందిస్తున్నారన్నారు.కోడెల మృతి ఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. మానవ తప్పిదం లేదా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఘటన జరిగిందని తేలితే ప్రభుత్వ పరంగా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. వేములవాడలో ఆధునిక పద్ధతుల్లో నూతన గోశాల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 40 ఎకరాల స్థలాన్ని సేకరించి, క్యాబినెట్ ఆమోదం కూడా పొందినట్లు విప్ తెలిపారు. త్వరలోనే నిర్మాణానికి సంబంధించిన చర్యలు చేపట్టి వీలైనంత త్వరగా నూతన గోశాలను అందుబాటు లోకి తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు..భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని రాజన్న ఆలయానికి సమర్పించే కోడెల సంరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా ప్రభుత్వం, దేవాదాయ శాఖ,పశుసంవర్ధక శాఖ సమన్వయంతో పనిచేస్తామన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటామన్నార .ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, ఆలయ ఈవో, అధికారులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (జనం సాక్షి)నిజామాబాద్ పట్టణంలో మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగింది. అనంతరం ఖిలా రోడ్డు, నెహ్రూ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన వారు.. ప్రవక్త మహమ్మద్ బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావం, కరుణ, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ లౌకిక, సెక్యులర్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తుందని షబ్బీర్ అలీ తెలిపారు. కులం, మతం, భాష, ప్రాంతం అనే తేడాలు లేకుండా ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవించడం కాంగ్రెస్ పార్టీ విధానమని చెప్పారు. తెలంగాణలో ప్రతి పౌరుడు ప్రశాంతంగా, గౌరవంగా జీవించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. భారీగా పాల్గొన్న ప్రజలు ,మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఖిలా రోడ్డు నుంచి నిర్వహించిన ర్యాలీలో వేలాది మంది ముస్లిం



సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు. ర్యాలీ ఆద్యంతం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, సుడా చైర్మన్ కేశవేణు, శేఖర్ గౌడ్, నరాల రత్నాకర్, జావిద్ అక్రమ్, కుద్దూస్, హారున్, కార్పొరేటర్లు సజ్జాద్ రహీల్, నయీమ్ షారుక్, అబ్దుల్ కరీం, అబుద్ బిన్ హందన్, అన్వార్, మొహమ్మద్ అహ్మద్, కో–ఆప్షన్ మెంబర్ మహేందర్ సింగ్, ఆసిఫ్, వహీద్ తదితరులు పాల్గొన్నారు. మిలాద్ కమిటీ అధ్యక్షులు షాయిబ్ రజా, మహమ్మద్ అబ్బు రజా, రషీద్ రజా, ముజాహిద్ ఖాన్, పాపా ఖాన్, జావీద్ ఖాన్, కయ్యూమ్, షబ్బీర్ రజ్జాక్, జఫర్ తదితరులతో పాటు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మొయిన్, సమీ, రియాజుద్దీన్, సఫ్దర్, అఫ్రోజ్ ఖాన్, సాదిక్ సోహైల్, షైక్ మహబూబ్, పర్వేజ్, ఈసా, మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మిలాద్ ఉన్ నబీ వేడుకల సందర్భంగా నిజామాబాద్‌లో మత సామరస్యం, సోదరభావం, ఐక్యతను చాటే వాతావరణం నెలకొంది.

# నగరంలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 26 (జనంసాక్షి) : మహ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా నగరంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను గురువారం ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఉదయం బొంబాయి స్కూల్లో ఆసారే ముబారక్ దర్శనం అనంతరం హుస్సేనీపుర బొంబాయి స్కూల్ నుంచి ఉదయం 10 గంటలకు మొదలైన ర్యాలీని మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు ఫరీదా బాబా, ప్రధాన కార్యదర్శి గులాం రబ్బాని ఖాద్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం హిందూ, ముస్లింల ఐక్యతను చాటుతూ గంగా జమున తెహజీబ్బు కాపాడటంలో ఎప్పుడూ ముందు ఉంటుందని మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవాళికి ఆదర్శమని ఆ మహనీయుడు చూపిన బాటలో నడిచి ప్రతి ఒక్కరూ జీవితాన్ని పునీతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



# ఎస్ఐఆర్ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

కామారెడ్డి, జిల్లా ప్రతినిధిఆగస్టు 26( జనం సాక్షి)ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని గ్రామాల్లో గురువారం, ఆగస్టు 27న గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. గ్రామ సభల్లో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితర అధికారులు పాల్గొంటారని తెలిపారు. నోటీసుల జారీ, విచారణ ప్రక్రియ, అభ్యంతరాల నమోదు, వాటి పరిష్కార విధానం తదితర అంశాలపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. జుక్కల్ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నిర్వహించే గ్రామ సభలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితా సక్రమంగా ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో కీలకమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు



జాబితాలో ఉండేలా, అనర్హులు మరియు పునరావృత నమోదులను గుర్తించేలా ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు చురుకుగా పాల్గొని తమ వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం లో ప్రతి ఓటరు భాగస్వామ్యం కీలకమని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ పేర్కొన్నారు. అందువల్ల ఆగస్టు 27న నిర్వహించే గ్రామ సభలకు ప్రజలు తప్పనిసరిగా హాజరై ఓటరు జాబితాను పరిశీలించి, తమ అభ్యంతరాలు, సూచనలు అధికారులకు తెలియజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టంను అందించిన వెంకటేశ్వరరావు మాధవి



ముస్తాబాద్ ఆగస్టు 26 (జనం సాక్షి)ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు పుట్టిన ఊరు విద్య బుద్ధులు నేర్పించిన పాఠశాల చిన్నప్పుడు దోస్తులతో కలిసిమెలిసి తిరిగినటువంటి రోజుల్లో గ్రామానికి ఎంత చేసిన తక్కువే గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 19 వేల రూపాయల విలువ గల సౌండ్ సిస్టంను,దాతగూడెంస్థానికులుచిట్నేనీమాధవివెంకటేశ్వరరావు దంపతులు విరాళంగా అందించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం పాఠశాలకు ఇద్దరు విద్యా వాలంటీర్లను నియమించి వారికి జీతభత్యాలు కూడా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి మొండయ్య గారు వెంకటేశ్వరరావు గారిని ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి సదవకాశాన్ని ఉపయోగించుకుని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థితికి రావాలని కోరారు. గూడెం గ్రామ సర్పంచ్ తాటిపల్లి శంకర్ , పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాత అయిన వెంకటేశ్వరరావు సార్ గారిని అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు నూగూరి రాజేశ్వరి , జిల్లా విద్యాధికారి, గ్రామ సర్పంచ్, పాలకవర్గం అందరూ కలిసి శ్రీ వెంకటేశ్వరరావు సారు గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుల్తాన్ఎల్లయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,వేణు , శ్రీనివాస్, కళ్యాణి, అనన్య, ఉమారాణి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దేవిక గారు,సర్పంచ్ తాటిపల్లి శంకర్ గారు, ఉప సర్పంచ్ దగ్గు భవిత –నవీన్ , షాద శ్రీనివాస్, ఆవునూరి హరిక– తిరుపతి, విద్యాసాగర్ రావ్ చిట్నేని అంజన్ రావు , చిట్నేని శ్రీనివాసరావు, కుర్ర సావిత్రి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫోన్లతో పోరాడుతూ యూరియా కోసం యుద్ధం చేస్తున్న యువత



ముస్తాబాద్ ఆగస్టు 26 (జనం సాక్షి)యాప్ ద్వారా రైతులకు యూరియా అందుతుందని ఎన్ని ప్రయత్నాలు చేసినా కంటికి కూడా కనబడకుండా పోతున్న యూరియా బ్యాగుఇదే పరిస్థితి ఇలా ఉంటే రై తులు తమ కాయకష్టకం కష్టపడ్డ రైతుల పంట నష్టపోయి ఆర్థికంగా మానసికంగా కృంగి కృషించిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయిదీనిపైన అధికారులు ఆలోచించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటే తప్ప నాయకులు గాని అధికారులు కానీ ప్రజలు కానీ ఇబ్బంది పడే అవకాశం ఎక్కువరోజీ ఫోన్లు పట్టుకొని రైతులతో పాటు సర్పంచ్ గా నేను కూడా కూర్చొని ఎన్ని ప్రయత్నాలు చేసినా కంటికి కనరాని యూరియామరి అధికారులకు ఏదైనా ప్రజల బాటు ఉంటే అలా చెప్పిన బాగుంటదిఈ యాప్ ద్వారా క్లస్టర్ వైజ్ గా యూరియాని ఆధార్ కార్డు సిస్టంతో రేషన్ బియ్యం ఇచ్చినట్లుగా ఇచ్చినా కూడా రైతులకు సరిపడా యూనియన్ అందుతుంది అనేది మా ఆలోచనరాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంవిషయాన్ని ఆలోచించి తక్షణమే రైతులకుమేలు జరిగేలా చేయాల్సిందిగా రైతులు కోరుతున్నారు

## సర్వారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**ముత్తారం ఆగస్టు 26(జనంసాక్షి):** మైదంబండ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వారం గ్రామంలో రూ.5 లక్షల సీఆర్ఆర్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను సర్పంచ్ బియ్యని శివకుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో నిధులు మంజూరయ్యాయని తెలిపారు. పోచమ్మ టెంపుల్ నుంచి మెయిన్ రోడ్డు వరకు పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగమోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ పిట్టల రామస్వామి, వార్డు సభ్యులు బియ్యని రాజబాబుతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హరిపురంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**ముత్తారం ఆగస్టు 26(జనంసాక్షి):** మండలంలోని హరిపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం స్థానిక గ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతి లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సులభంగా అందేలా స్మార్ట్ రేషన్ కార్డులు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూస తిరుపతి, వార్డు సభ్యులు చేనవేన సాయికుమార్, రేషన్ డీలర్ చేల్కల లింగభవాని సుధీర్, గ్రామస్తులు యార రాజయ్య, అలువోజు రాజబాబు, తాడూరి మల్లయ్య, రమేష్, సంపతి, గుర్రాల రామచంద్రం, సాయి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయుల రక్షణకు కఠిన చట్టాలు తీసుకురావాలి




**ఆర్మూర్, ఆగస్ట్ 26(జనంసాక్షి):** ఇటీవల జరిగిన ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్య సంఘటన నిమిత్తం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు, ప్రైవేట్ ఉపాధ్యాయుల రక్షణ కోసం కఠిన చట్టాలు తీసుకురావాలని కోరుతూ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యకు పోలీస్ శాఖ కార్యాలయంలో బుధవారం వినతి పత్రం అందించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పిల్లల తల్లి తండ్రులకు చట్టాల పైన, ప్రవర్తన, క్రమశిక్షణ పైన ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ విషయానుసారం ప్రైవేట్ పాఠశాలల తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వారు సిపి కి తెలియజేశారు. దేశంలోని అత్యుత్తమ చీఫ్ అధికారుల జాబితాలో చోటు సంపాదించిన అసోసియేషన్ తరఫున పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్మూర్ మండల అధ్యక్షులు విద్య ప్రవీణ్ పవార్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీ భాషిత సుందర్, మండల సెక్రటరీ నలంద ప్రసాద్, కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 26 (జనం సాక్షి)** ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకుని సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మీలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. జామే మజీద్ నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా మీదుగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. పెద్ద సంఖ్యలో యువత ర్యాలీలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టి, ప్రధాన ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు. సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. అనంతరం జామే మజీద్ నుంచి దర్గా వరకు ముస్లిం సోదరులు పాదయాత్ర నిర్వహించారు. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ వద్ద నిర్వహించిన ఖీర్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు శాంతి, సోదరభావం, దయ, మానవత్వం, సేవాభావం వంటి విలువలను చాటుతూ ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సమీ, మాజీ అధ్యక్షులు, యూసుఫ్, ముస్తఫా, సత్తార్, సయ్యద్ సమద్, రఫీక్, మునీర్, సయ్యద్ సోహెల్, సయ్యద్ పెద్దలు పాల్గొన్నారు.

## బి ఎల్ఏ లు అప్రమత్తంగా పనిచేస్తూ సవరణ చేసే బాధ్యత తీసుకోవాలి




**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 26 (జనం సాక్షి)** సర్ రెండో విడతలో భాగంగా బి.ఎల్. ఏ లు ప్రతి ఇల్లిల్లూ తిరిగి సవరణ చేసే బాధ్యత తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్లలోని పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ జనరల్ సెక్రటరీ ప్రక్రుద్దీన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాసులు మాట్లాడుతూ సమగ్ర ఓటరు జాబితా రెండో విడత కార్యక్రమాలలో భాగంగా బి ఎల్ ఏ లు ప్రతి ఒక్కరు ఇల్లిల్లూ తిరిగి సవరణ చేయాలని సిఫ్టింగ్, డూప్లికేట్, అప్డేట్ ఉన్న వారి ఇండ్లను సమగ్రంగా పరిశీలించి, ఓటరు జాబితా తయారు చేయాలని కోరారు. ఇప్పటివరకు బూతులవారీగా 100 నుంచి 200 వరకు అనర్హులుగా ప్రకటించి, ఓటరు జాబితా నుంచి తొలగించబడ్డాయని పేర్కొన్నారు. బెంగాల్ లో 60 లక్షల పైన ఓట్లు పోతే అక్కడి గవర్నమెంట్ మారిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఉన్న బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రతిరోజు కనీసం 30 ఇండ్లు తిరుగుతూ వివరాలు సరిగా నమోదు కాని వారిని గుర్తించి సమగ్రమైన ఓటర్ల వివరాలు బిఎల్ఓ లకు అందజేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన బి.ఎల్.ఏలు ప్రతి ఇంటికి తిరిగి వెళ్లాల్సి ఉంటుందని బిఎల్ఎలకు సవరణ చేసే బాధ్యత ఉంటుందని, తుది జాబితా ప్రకటించే వరకు అప్రమత్తంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, నిమ్మ తిరుపతి గౌడ్, మండల తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండ గ్రామంలో సిజిఎఫ్ నిధులతో రాజా రాజేశ్వర స్వామి దేవస్థానం కు భూమి పూజ





**కథలాపూర్ మండలం సిరికొండఆగస్టు 26 (జనం సాక్షి)** గ్రామంలో రూ.50 లక్షల సీ జీ ఎఫ్ నిధులతో నిర్మించనున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. సిరికొండ గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచే ఈ ఆలయ నిర్మాణంతో భక్తులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధి, ఆలయాల పరిరక్షణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారుఆలయాల పరిరక్షణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నార. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధి.. ఈ కార్యక్రమంలో సిరికొండ గ్రామ సర్పంచ్ ముదం రవి ఉపసర్పంచ్ చిట్టుకూరి మల్లయ్య, మరియు పాలకవర్గం మండల అధ్యక్షుడు కాయతి నాగరాజు ఏఎంసి చైర్మన్ పుండ్రా నారాయణ రెడ్డి సీనియర్ నాయకులు చెదలు సత్యనారాయణ, తోట్ల అంజయ్య, శ్రీహరి, పులి హరి ప్రసాద్ సర్పంచులు ఎండి రజియా రఫీ, కుంట లక్ష్మి నరేష్, డైరెక్టర్ వాకిటి రాజారెడ్డి, సోషల్ మీడియా మరియు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# కుర్ధుల్‌పేట్‌లో పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

**సిరికొండ, ఆగస్టు 26 (జనం సాక్షి):** నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కుర్ధుల్‌పేట్ గ్రామంలో లబ్ధిదారులకు భరోసానిస్తోంది. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇంటికి బుధవారం సర్పంచ్ గాండ్ల నవనీత సతీష్ ముగ్గు వేసి ఇంటి నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. కుర్ధుల్‌పేట్ గ్రామంలో అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ



ఇళ్లు అందేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరింత మందికి లబ్ధి చేకూరేలా కృషి చేస్తానని సర్పంచ్ గాండ్ల నవనీత సతీష్ తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. పేద కుటుంబానికి సొంతింటి అవకాశం కల్పించిన ప్రభుత్వానికి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలో సహకరించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బోయినిపల్లి మండల కాంగ్రెస్ నూతన కమిటీ నియామకం

**బోయినిపల్లి ఆగస్టు 26 (జనం సాక్షి)** ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచనల మేరకు బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ నియమించారు. నూతన కమిటీలో ఉపాధ్యక్షులుగా గుడి శ్రీనివాస్‌రెడ్డి, చంద్రగిరి ప్రేమ్, ప్రధాన కార్యదర్శులుగా నిమ్మ భరత్‌రెడ్డి, కత్తెరపాక శ్రీనివాస్, సనా సత్యం, సార్ల వసంతలను నియమించారు. మరో ఆరుగురిని కార్యదర్శులుగా, తొమ్మిది మందిని ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నియమించారు. మొత్తం 21 మందితో మండల కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కమిటీ నియామక పత్రాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సువీన్ యాదవ్‌కు జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



Mobile: 9885216306
9328004425

DISTRICT CONGRESS COMMITTEE
RAJANNA SIRCILLA

SANGEETHAM SRINIVAS
President

The following names are appointed as BOINPALLY MANDAL Committee

| S.No. | Name | Position |
|---|---|---|
| 01 | [illegible] | Vice president |
| 02 | [illegible] | Vice president |
| 03 | [illegible] | General Secretary |
| 04 | [illegible] | General Secretary |
| 05 | [illegible] | General Secretary |
| 06 | [illegible] | General Secretary |
| 07 | [illegible] | Secretary |
| 08 | [illegible] | Secretary |
| 09 | [illegible] | Secretary |
| 10 | [illegible] | Secretary |
| 11 | [illegible] | Secretary |
| 12 | [illegible] | Secretary |
| 13 | [illegible] | Executive Member |
| 14 | [illegible] | Executive Member |
| 15 | [illegible] | Executive Member |
| 16 | [illegible] | Executive Member |
| 17 | [illegible] | Executive Member |
| 18 | [illegible] | Executive Member |
| 19 | [illegible] | Executive Member |
| 20 | [illegible] | Executive Member |
| 21 | [illegible] | Executive Member |

SANGEETHAM SRINIVAS
President

మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కమిటీ సభ్యులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీకి బలమైన కార్యకర్తల వ్యవస్థను ఏర్పాటు చేసి కాంగ్రెస్‌ను మరింత పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సువీన్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులతో కలిసి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్‌వన్నీ కుట్రలేనని తేలింది

**మంథని, ఆగస్టు 26, (జనంసాక్షి ) :** ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్‌గా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇన్ని రోజులు కాంగ్రెస్ పార్టీ చేసినవన్నీ కుట్రలేనని తేలిపోయిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. బుధవారం మంథని మండలం సిరిపురం గ్రామంలోని సుందిళ్ల బరాజ్‌లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ తోకలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నైపుణ్యతపై కాంగ్రెస్ పార్టీ మూడు సంవత్సరాలుగా చేసిన కుట్రలను వాటర్ పవర్ సెంట్రల్ రీసెర్చ్ స్టేషన్, ఎన్‌డీఎస్ఏ బృందం పటాపంచలు చేస్తూ హైకోర్టుకు నివేదికలు అందించిందని ఆయన తెలిపారు. కాళేశ్వరంపై చేసిన ఆరోపణలు ఏవీ నిజం కాదని నిర్ధారణ అయిందన్నారు. అతి పెద్ద ప్రాజెక్టును నిర్మించి అందుబాటులోకి తీసుకువస్తే రేవంత్‌రెడ్డి నిర్వీర్యం చేయాలని చూస్తుంటే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు ఒత్తుతూ చూస్తు ఉండిపోయాడని ఆయన విమర్శించారు. తండ్రి కొడుకులు ఈ నియోజకవర్గంలో అనేక ఏండ్లు పాలించి ఒక్క చెక్ డ్యాం, ఒక్క బ్రిడ్జి కట్టలేదని, అదే కేసీఆర్ హాయాంలో తాను ఎమ్మెల్యే ఉన్న సమయంలో బొక్కలవాగుపై చెక్‌డ్యాంలు, గోదావరిపై బ్రిడ్జిలు నిర్మించామని గుర్తు చేశారు. 150 కిలో మీటర్ల విస్తీర్ణంలో నిండుకుండలా సముద్రాన్ని తలపించేలా ఉన్న గోదావరినదిని రేవంత్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌లు



నిర్వీర్యం చేయాలని ఏడారిని తలపించేలా చేశారని ఆయన అన్నారు. ఇప్పటి వరకు దోచుకున్న కాడికి సరిపోతదని, వేల కోట్లు దోచుకున్నారని ఇప్పటికే జోరుగా ప్రచారం జరుగుతోందని, ఇప్పటకైనా దుద్దిళ్ల శ్రీధర్ కళ్లు తెరువాలన్నారు. ఆనాడు ప్రాజెక్టు ద్వారా మత్స్య సంపద పెరిగిందని, గ్రౌండ్ వాటర్ పెరిగి సాగు విస్తీర్ణం కూడా పెరిగిందని ఆయన వివరించారు. ఒకప్పుడు బతుకు దెరువు కోసం దుబాయ్‌లాంటి దేశాలకు వలసపోయిన బెస్తపల్లి వాసులు ప్రాజెక్టు నిర్మాణంతో మత్స్య సంపద పెరిగి ఇక్కడికే వచ్చారని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బరాజ్‌లో నీటిని నిల్వ చేయకపోవడంతో ఉపాది లేక వలసబాట పట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులో నీళ్లు నిలిపే అంశం ప్రభుత్వం మీద ఉందని దాన్ని మేం వ్యతిరేకిస్తలేమని సెంటర్ వాటర్ రిసెర్చ్ స్టేషన్, ఎన్‌డీఎస్ఏ బృందం చెప్తున్నా కానీ సుందిళ్ల బ్యారేజీకి ఏమీ కాకున్నా నీళ్లు ఆపకుండా నిర్వీర్యం చేయాలని మంథని ఎమ్మెల్యే చూశాడని అర్థం అవుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఇంకా ప్రజలపై మమకారం పెరుగడంలేదన్నారు. కేవలం ఢిల్లీకి మూటలు మోసుకుపోవడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచించడం లేదని ఆయన విమర్శించారు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రయోజనాలు, అందుకే మంచి ఫలితాలు వచ్చాయని గుర్తించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బరాజ్‌ల గేట్లు మూసి నీళ్లు ఆపాలని, లేనిపక్షంలో ప్రజలే నీళు ఆపుకునే రోజులు వస్తాయని ఆయన హెచ్చరించారు.

# పల్లగుట్టను కాపాడుకుందాం ప్రకృతి సంపదగా భావితరాలకు అందిద్దాం



**ముస్తాబాద్ ఆగస్టు 26 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన పల్లగుట్ట పరిరక్షణ కోసం గూడూరు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఐక్యంగా కదిలారు. యువకులు, మహిళలు, పెద్దలు ఒకే వేదికపై నిలిచి పల్లగుట్టను కాపాడుకుందాం.. భావితరాలకు అందిద్దాం అంటూ నినదించారు. సర్వే నంబర్ 410లో, నామాపూర్ సరిహద్దుగా ఉన్న పల్లగుట్ట వర్షపు నీటిని ఒడిసిపట్టి తాగునీరు, సాగునీటి అవసరాలకు ఉపయోగపడే ప్రకృతి సంపదగా నిలిచిందని ప్రజలు తెలిపారు. గతంలో సుమారు 60 ఎకరాలకు మైనింగ్ అనుమతులు వచ్చినప్పుడు గ్రామస్తులంతా ఏకమై తవ్వకాలను అడ్డుకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం 11 ఎకరాలకు అనుమతులు పొందిన నేపథ్యంలో పల్లగుట్టను ధ్వంసం చేసే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పల్లగుట్ట కేవలం మట్టి, రాళ్ల గుట్ట కాదని, జీవరాశులకు ఆవాసంగా, భూగర్భజలాల పరిరక్షణకు ఆధారంగా ఉన్న ప్రకృతి వరమని పేర్కొన్నారు. ఈ సంపదను కాపాడటం నేటి తరానికి ఉన్న సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. నామాపూర్ ప్రజలు కూడా పరిరక్షణ ఉద్యమానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీటి వెంకట నరసింహారావు, సాకలి. రమేష్, ఉపసర్పంచ్ తాటకార్ల ప్రభాకర్‌తో పాటు గ్రామ వార్డు రైతులు సభ్యులు గ్రామ యువకులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నిక



**జమ్మికుంట, ఆగస్టు 26 (జనం సాక్షి):**తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జమ్మికుంట మండల అధ్యక్షులు బ్రహ్మశ్రీ ఉమ్మడి సూరాచారి, మండల గౌరవ అధ్యక్షులు కైరోజు రాజమౌళి చారి ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట పట్టణ అధ్యక్షున్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జూపాక శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి దురిశెట్టి రాజు చారి, కోశాధికారి ధరణి సంపత్ చారి ఎన్నికయ్యారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, వైస్ చైర్మన్ మహమ్మద్ జావిద్, కౌన్సిలర్ చింతల శ్రీనివాస్ లు హాజరు కాగా గౌరవాధ్యక్షులు పోలోజు రవీంద్ర చారి, ముఖ్య సలహాదారులు, కార్యవర్గ సభ్యులు, విశ్వబ్రాహ్మణ కులబాంధవుల మధ్యన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వోపా హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు నాగభూషణ చారి తదితరులు హాజరయ్యారు.



## ఇద్దరికి యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులుగా అవకాశం

**రుద్రంగి ఆగస్టు 26 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ కమిటీలో రుద్రంగి మండలానికి చెందిన ఇద్దరు యువ నాయకులకు కీలక పదవులు లభించాయి.రుద్రంగి మండలానికి చెందిన పూదరి ప్రశాంత్,చెల్కల శ్రీకాంత్ లను జిల్లా కార్యదర్శులుగా నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వారు మాట్లాడుతూ, తమపై నమ్మకంతో పదవులు ఇచ్చిన ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, యువతను పెద్ద ఎత్తున కాంగ్రెస్ వైపు ఆకర్షించేలా పని చేస్తామని తెలిపారు.

## తాళ్ల రామడుగులో గుంతలమయమైన రోడ్లకు తక్షణ పరిష్కారం



**సిరికొండ , ఆగస్టు 26 (జనం సాక్షి):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తాళ్ల రామడుగు గ్రామంలోని పలు రోడ్లు దెబ్బతిని పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రోడ్లపై రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతల కారణంగా వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. విషయం గ్రామ సర్పంచ్ వరలక్ష్మి సంతోష్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను చిప్స్‌తో పూడ్చివేయించి తాత్కాలికంగా సమస్యను పరిష్కరించారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే స్పందించి రోడ్లపై గుంతలను పూడ్చివేయించిన సర్పంచ్ వరలక్ష్మి సంతోష్‌కు గ్రామ ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతున్న సర్పంచ్‌ను గ్రామస్థులు అభినందించారు.

## మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**గన్నేరువరం, ఆగస్టు 26 (జనంసాక్షి):**గన్నేరువరం మండలంలోని చొక్కారావుపల్లె గ్రామానికి చెందిన కొలమద్ది సతీష్ మూడు నెలల క్రితం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. స్నేహితుడు మృతితో ఆయన కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్న 2008 – 2009 పదవ తరగతి తోటి మిత్రులు 60 మంది కలసి రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని సతీష్ కూతురు పేరుమీద సుకన్య సమృద్ధి ఖాతాలో ఫిక్స్ డిపాజిట్ చేసి స్నేహానికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ.. సతీష్ మృతి తమకు, ఆయన కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ కష్ట సమయంలో సతీష్ కుటుంబానికి తామంతా అండగా ఉంటామని, భవిష్యత్తులో కూడా కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సంతోష్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# ఆర్జీ-2 ఏరియాలో క్వార్టర్స్ కేటాయింపుపై కౌన్సిలింగ్



**8వ కాలనీ (, జనంసాక్షి) ఆగస్టు 26:** సింగరేణి ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఆర్జీ-2 ఏరియాలోని సెక్టార్-3 కాలనీలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను అర్హులైన ఉద్యోగులకు కేటాయించేందుకు యాజమాన్యం బుధవారం కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించింది.యైటింక్లైన్ కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన ఈ కౌన్సిలింగ్‌కు సెక్టార్-3 కాలనీలో మొత్తం 483 క్వార్టర్లు అందుబాటులో ఉండగా, వాటి కోసం 93 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. సీనియారిటీ ప్రాతిపదికన ఉద్యోగులను కౌన్సిలింగ్‌కు పిలవగా 28 మంది హాజరయ్యారు. వారిలో 18 మంది ఉద్యోగులు తమకు నచ్చిన క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు.క్వార్టర్ల కేటాయింపు ప్రక్రియను యాజమాన్యం పూర్తి పారదర్శకంగా, ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఉద్యోగులకు మెరుగైన నివాస సౌకర్యం కల్పించడం ద్వారా వారి పని సామర్థ్యం పెరిగి, తద్వారా సంస్థ అభివృద్ధికి మరింత తోడ్పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రీ సింగ్ శ్రీనివాస్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ శ్రీ గంధం సాంబశివరావు, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ సునీత, ఓసీపీ-3 సంక్షేమాధికారి శ్రీ షేక్ అజీజ్, ఈఈ సివిల్ సోనియా, జూనియర్ అసిస్టెంట్ శ్రీలేఖ, క్వార్టర్ సెక్షన్ గార్డ్ శ్రీ అరుకాల శ్రీనివాస్ తదితరులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లూరు శివారులో యువకుడి ఆత్మహత్య



**8వ కాలనీ 26 (జనంసాక్షి)** అల్లూరు గ్రామ శివారులో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన 34 ఏళ్ల మాగు రాజ్‌కుమార్ బుధవారం చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాజ్‌కుమార్ ఆర్జీ-2 పరిధిలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు.స్థానికుల వివరాల ప్రకారం.. రాజ్‌కుమార్ మంగళవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు.



బుధవారం అల్లూరు గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకున్న స్థితిలో ఆయన మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే గోదావరిఖని టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించేందుకు చర్యలు చేపట్టారు. ఘటనపై కేసు నమోదు చేసి, రాజ్‌కుమార్ ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఆత్మహత్యకు దారితీసిన పూర్తి కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసుల దర్యాప్తులో మరిన్ని వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

## ఆదివరాహస్వామి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి



**కమాన్‌పూర్, ఆగస్టు 26, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివరాహ స్వామి వారి జయంతి ఉత్సవాల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. శ్రీ ఆదివరాహ స్వామి వారి జయంతి ఉత్సవాల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీనుబాబును ఆలయ కమిటీ చైర్మన్ ముస్కుల దామోదర్, ఈవో కాంతారెడ్డి, డైరెక్టర్లు శాలువాతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. శ్రీ ఆదివరాహ స్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా స్వామివారి సేవల్లో విశేషంగా పాల్గొన్న వారికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో మెమెంటోలను దుద్దిళ్ల శ్రీను బాబు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆలయ పాలక మండలి సభ్యులను, అధికారులను, ఆలయ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.



## పదవీ విరమణ పొందనున్న జీఎం సీహెచ్‌పీ కార్పొరేట్‌కు ఆత్మీయ సన్మానం

**8వ కాలనీ (సిటిన్యూస్), ఆగస్టు 26:** సింగరేణి సంస్థలో 38 సంవత్సరాల 8 నెలల పాటు వివిధ హోదాల్లో అంకితభావంతో విధులు నిర్వహించి, ఈ నెల 31న పదవీ విరమణ పొందనున్న జీఎం (ఈడఎం) సీహెచ్‌పీ కార్పొరేట్ శ్రీ ఎస్.వి. రామమూర్తికి రామగుండం ఏరియా-2లో బుధవారం ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జీ-2 జనరల్ మేనేజర్ కార్యాలయానికి విచ్చేసిన శ్రీ రామమూర్తిని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ టి. లక్ష్మీపతి గౌడ్ శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం జీఎం శ్రీ టి. లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ.. శ్రీ రామమూర్తి సింగరేణి సంస్థకు అందించిన సుదీర్ఘ సేవలు మరువలేనివని అన్నారు. ముఖ్యంగా సీహెచ్‌పీ, ఈడఎం విభాగాల్లో ఆయన అందించిన సాంకేతిక సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీ ఎస్.వి.



రామమూర్తి తన అనుభవాలను పంచుకున్నారు. తన తొలి పోస్టింగ్ జీడీకే-9 ఇంక్లైన్‌లో జరిగిందని, అందుకే ఆర్జీ-2 ఏరియా తనకు మదర్‌ల్యాండ్ లాంటిదని భావోద్వేగంతో తెలిపారు. తన సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో యాజమాన్యం, సహచర ఉద్యోగులు అందించిన సహకారాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. కార్యక్రమంలో జీఎం క్వాలిటీ, ఆర్జీ రీజియన్ శ్రీ జె. వెంకటరమణ, ఎస్ఓ టు జీఎం శ్రీ మాలోత్ పాటు వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆదివరాహస్వామికి శతఘటభిషేకం దిగ్విజయంగా ముగిసిన జయంతి ఉత్సవాలు

**కమాన్ పూర్, ఆగస్టు 26, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలంలోని ప్రసిద్ధ ఆదివరాహ స్వామి ఆలయంలో గత నాలుగు రోజుల నిర్వహి స్తున్న స్వామి వారి జయంతి ఉత్సవాలు దిగ్విజయ ంగా ముగిసాయి. చివరి రోజు బుధవారం ఆదివరా హ స్వామికి ప్రత్యేక పూజల నడుమ 108 కళాశాల తో అభిషేకం చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కిక్కిరిసింది. వేద మంత్రోచ్చారణల నడుమ స్వామివారి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వరప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు సముద్రాల వేణుగోపాలా చార్యులు, శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివరాహస్వామి ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, కాళేశ్వరం దేవాలయ చైర్మన్ మోహన్ శర్మ, ఆలయ డైరెక్టర్లు, అర్చకులు,



సిబ్బందితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ కుటుంబాలకు ఆయురా రోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. అనంతరం కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన మాదాసు రవీందర్ సుజాత కుటుంబం భక్తుల కోసం మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## రైతులకు అవస్థలు యాప్ ద్వారా యురియ అందుతుందా

**ముస్తాబాద్ ఆగస్టు 26 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. నాఫ్స్కాబ్ చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూయూరియా కోసం రైతులు అవస్థలు యాప్ ద్వారా యూరియా అందుతుంది అని చెబుతున్న అధికారులు, రైతులు మాత్రం గంటల తరబడి ఫోన్ ల తో ప్రయత్నలు చేస్తున్నప్పటికి యూరియా బ్యాగులు అందుబాటలోకి రావడం లేదని తెలిపారు. స్మార్ట్ లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు ఫోన్ ఎలా వాడాలో రైతులకు అర్థం కావటంలేదు. రైతులు పంట నష్ట పోయి ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుంది అని తెలిపారు సమస్య పై



వెంటనేరైతులను ఇబ్బంది పెడుతున్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించిలని కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ పట్టణ బిఆర్ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, జిల్లా మాజీ కో అప్షన్ సభ్యులు సర్వర్ పాషా, మాజీ పట్టణం అధ్యక్షులు రాచమడుగు సంతోష్ రావు, గూడూరి భరత్, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, యూత్ అధ్యక్షులు మండల శీలం స్వామి, పార్టీ నాయకులు కోడె శ్రీనివాస్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**కమాన్‌పూర్, ఆగస్టు 26, ( జనంసాక్షి ):** పెద్దపల్లి జిల్లాకమాన్‌పూర్ మండలంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం సోదరులు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు గుండారం, రొంపికుంట గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. హజ్రత్ మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి ముస్లిం సోదరులు జాగరణ నిర్వహించారు. బుధవారం ఉదయం కమాన్‌పూర్ మండల కేంద్రంలో యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు.



అనంతరం మండల కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో చిన్నాపెద్దా తేడా లేకుండా సహపంక్తి భోజనాలు నిర్వహించారు. మతసామరస్యాన్ని చాటేలా వేడుకలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీక్ సోహెల్, అల్ఫాన్ ఖాన్, సయ్యద్ ఇక్బాల్, యూసుఫ్, మతిన్ ఖాన్, అహ్మద్, ఇలియాజ్, నజీబ్, సద్దాం, అన్వర్, బాబా మేస్త్రీ, నిజాం, సయ్యద్ గౌస్, మహబూబ్, షేక్ అలీ, జలీల్, సర్వర్, ఖురేషీ, మున్ను, సోహెబ్ తదితరులు పాల్గొన్నారు

## ఆదివరాహ స్వామిని దర్శించుకున్న భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దంపతులు



**కమాన్‌పూర్, ఆగస్టు 26, ( జనంసాక్షి ) :** భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు దంపతులు బుధవారం పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలంలోని ప్రసిద్ధ ఆదివరాహ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్ కోట రాజబాపును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టత, నిర్వహణకు సంబంధించిన విషయాలను చైర్మన్ దంపతులు తెలుసుకున్నారు. ఆదివరాహ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి, ఆరేళ్ల మహేందర్ గౌడ్, మల్యాల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న మేడపాటి



**ఎడపల్లి, ఆగస్టు 26 ( జనంసాక్షి ) :** ఎడపల్లి, సాలూర మండలంలో జరిగిన పలు కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఎడపల్లి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ నూతన గృహప్రవేశం, సాలూర మండల కేంద్రంలో బుద్ద రాకేష్, బుద్ద రూపేష్ ల కార్యక్రమంలో ఆయనతో పాటు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట జిల్లా ఉపాధ్యక్షులు ఎడపల్లి సర్పంచ్ కందకట్ల రాంచందర్, శ్రీధర్, వివిధ మండలాల అధ్యక్షులు పసులోటి గోపీకిషన్, సిర్ప సుదర్శన్, సరిన్, యోగేష్, మాజీ మండల అధ్యక్షులు ప్రవీణ్, మల్లెపూల శ్రీనివాస్, సాయినాథ్, ఆనంద్, తదితరులు ఉన్నారు.

## అర్చకుడికి ఘన సన్మానం



**కమాన్‌పూర్, ఆగస్టు 26, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్‌లో నిర్వహించిన ఆదివరాహ స్వామి జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన ఆలయ అర్చకులు వరప్రసాదాచార్యులను శ్రీ హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నాలుగు రోజులపాటు స్వామివారి వివిధ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న అర్చకుల సేవలను ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు చిర్ర సత్యం, అధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి, కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, జంగపల్లి అజయ్, మెట్టు సాంబమూర్తి, పంజా సాయిరాం, మల్యాల మహేష్, యూసుఫ్ లల్లు, కోలేటి సురేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఊట్ పల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం



**బోధన్, ఆగస్టు 26 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం ఊట్ పల్లి గ్రామంలో బుధవారం మనోరమ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలోని 650 మందిని పరీక్షించిన వైద్యులు అనంతరం ఉచితంగా మందులను సైతం అందించారు. ఈ కార్యక్రమంలో మనోరమ హాస్పిటల్ మేనేజ్మెంట్, గ్రామ సర్పంచ్ ప్రశాంతి తిరుమలేష్, వినోద్ నాయక్, మాజీ సర్పంచు కృష్ణ, బలరాం, విక్టర్ పౌల్, కొత్తిమీర కర్ శివ గ్రామస్తులు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

## బక్కురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లేట్లెట్స్ దానం చేసిన యువకుడు

**భీమారం ( ఆగస్టు 26 )**భీమారం మండల మోత్కరావుపేట గ్రామానికి చెందిన ఎగుర్ల రాధ అనే మహిళ జ్వరంతో బాధపడుతుండగా జగిత్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో అడ్మిట్ కాగా వైద్యులు అత్యవసరంగా ప్లెట్లెట్స్ ( ప్లాస్మా ) అవసరమని ఆస్పత్రి వైద్యులు సూచింగా వెంటనే బక్కురి ఫౌండేషన్ చైర్మెన్ నరేష్ ను సంప్రదించగా ఆయన సూచన మేరకు పసనూర్ గ్రామానికి చెందిన ఈర్నాల తిరుపతి వెళ్లి ప్లేట్లెట్స్ దానం చేశారు.తిరుపతి ని బక్కురి ఫౌండేషన్ చైర్మెన్ నరేష్ మరియు ఆస్పత్రి సిబ్బంది, పేషెంట్ బంధువులు ,గ్రామస్థులు , పలువురు అభినందించారు

## ఆదివరాహస్వామిని దర్శించుకున్న మంథని కోర్టు ఏపీపీ



**కమాన్ పూర్, ఆగస్టు 26, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అర్థ కుమార్- హాసిని దంపతులు బుధవారం కమాన్ పూర్ లోని ఆదివరాహ స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు పండితులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టిన అనంతరం ఏపీపీకి దేవుని ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఎస్ఐ ప్రసాద్ పాల్గొన్నారు.

## టీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో నరసింహస్వామి ఆలయ డైరెక్టర్ ను సన్మానం



**ఎడపల్లి, ఆగస్టు 26 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం జాన్కంపేట్ లక్ష్మీ నరసింహా స్వామి దేవాస్థానం కమిటి డైరెక్టర్ జింక లక్ష్మీ లింగంను బుధవారం తెలంగాణ లోకల్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్ మహాజన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి ఉప సర్పంచ్ మచ్చూరి గంగాధర్, కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షుడు దవుర్ రత్నాకర్ రెడ్డి, కిసాన్ కేత్ మండల అద్యక్షుడు శ్రీ రాం ప్రసాద్, యూత్ కాంగ్రెస్ నాయకుడు నవీన్, సినీయర్ నాయకులు మైదాశీ ప్రతాప్ రెడ్డి, స్వామి గౌడ్, రాజ్ కుమార్, సుదాకర్, మొద్దోల్ల ఛిన్నా గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ కేవలం దారం కాదు రక్షణకు ప్రతీక

**8వ కాలనీ (జనంసాక్షి) ఆగస్టు 26:** రాఖీ పౌర్ణమి సందర్భంగా రాజూ-3 సింగరేణి కార్మికులకు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 8 ఇంక్లైన్ లైన్ కాలనీ మండల అధ్యక్షులు ఆకుల శశి ఆధ్వర్యంలో నిర్వహించిన రాఖీ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు రాఖీలు కట్టి, వారితో కుటుంబ సభ్యుల మాదిరిగా ఆత్మీయతను పంచుకున్నారు. రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి, పరస్పర ప్రేమ, విశ్వాసం, రక్షణకు ప్రతీక అని సంధ్యారాణి అన్నారు. సోదరి తన సోదరుడి చేతికి రాఖీ కట్టి అతని క్షేమాన్ని కోరుకోవడం ఈ పండుగలోని గొప్ప సంప్రదాయమని తెలిపారు.రాఖీ కేవలం ఒక దారం కాదని, ఆప్యాయత, బాధ్యత, రక్షణకు ప్రతీకగా నిలిచే పవిత్ర బంధమని పేర్కొన్నారు. అలాంటి పవిత్రమైన రోజున సింగరేణి కార్మికులకు రాఖీలు కట్టడం ఎంతో గర్వంగా ఉందన్నారు.సింగరేణి కార్మికులు భూమి పొరల్లోకి వెళ్లి బొగ్గును వెలికితీస్తూ దేశానికి వెలుగునందిస్తున్నారని



సంధ్యారాణి కొనియాడారు. కార్మికులు గనుల్లోకి వెళ్లిన ప్రతిసారీ వారు సురక్షితంగా తిరిగి వస్తారా లేదా అనే ఆందోళన వారి కుటుంబాల్లో ఉంటుందని, అయినప్పటికీ దేశం, సమాజం కోసం నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్న సింగరేణి కార్మికుల సేవలు అమూల్యమైనవని అన్నారు.మీ చేతికి కట్టే ఈ రాఖీ మీకు అక్కాచెల్లెళ్ల ఆత్మీయతను గుర్తు చేయడంతో పాటు, మీరు ఎల్లప్పుడూ సురక్షితంగా ఉండాలని కోరుకునే మా ఆశీర్వాదానికి ప్రతీక" అని సంధ్యారాణి అన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, భద్రతకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు మూకిరి రాజు, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, బీఎంఎస్ నాయకులు గట్టు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల కుమార్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు ఐలవేణి అనిల్ కుమార్, జంజర్ల శ్రీనివాస్, లింగం నాయక్, గంధం శంకర్, దూడపాక కుమార్, లింగాల శంకంతదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

మంథని, ఆగస్టు 26, (జనంసాక్షి ) : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్ లో మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆహ్లాద కరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయవచ్చని తెలిపారు . ఈ కార్యక్రమంలో సీఐ బి. స్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలక వర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, పోతరబోయిన శ్రీలత,



వేముల లక్ష్మి, ఎల్లంకి వంశీధర్ , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 26 (జనంసాక్షి)** :కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు బుధవారం నగరవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో మేయర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ భారీ కేక్‌ను కట్ చేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. అనంతరం శివభక్త హనుమాన్ దేవాలయం, కోదండ రామాలయం, మహాశక్తి దేవాలయం లో మేయర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, కరీంనగర్ నగరం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని దేవుడిని, అమ్మవారిని ప్రార్థించారు. మహాశక్తి దేవాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మేయర్ కొలగాని శ్రీనివాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ జన్మదినోత్సవం సందర్భంగా తీగలగుట్టపల్లి లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, వెంకటాద్రి హాస్పిటల్ వారిచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారుఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, తన జన్మదినం సందర్భంగా నగరవ్యాప్తంగా నిర్వహించిన వేడుకలు, సేవా కార్యక్రమాలు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించాయని తెలిపారు. నాపై ప్రేమాభిమానాలు చూపుతూ ఆశీర్వదించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ (నగర ప్రజలకు, పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రజలు చూపుతున్న ఆదరణ నాకు మరింత బాధ్యతను పెంచుతోంది. వారి ఆశీస్సులతో కరీంనగర్ నగర సమగ్ర అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేస్తానని మేయర్ పేర్కొన్నారు. మేయర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరవ్యాప్తంగా నిర్వహించిన కేక్ కటింగ్‌లు, ప్రత్యేక పూజలు, ఉచిత వైద్య శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు తదితర సేవా కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు మేయర్ కొలగాని శ్రీనివాస్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ కోదండ రామాలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**మల్యాల ఆగస్టు 26 (జనం సాక్షి)**మల్యాల మండల కేంద్రంలోని శివారులో ధర్మగిరి వద్ద నిర్మిస్తున్న శ్రీ కోదండ రామాలయ నిర్మాణానికి బుధవారం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం పాల్గొన్నారు.అర్చకులు వేద పండితులు వేదమంత్రోచ్చారణలు పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఆలయ నిర్మాణానికి భక్తుల నుంచి వచ్చిన చెందా కానుకల సుమారు 2 కోట్ల రూ తో ఆలయ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ కోదండ రామాలయ నిర్మాణానికి తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచులు,మండల ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుండెపోటుతో మృతి చెందిన కుటుంబని పరామర్శించారు ఎమ్మెల్యే



**వీణవంక ఆగస్టు 26(జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రానికి చెందిన వేణు రవీందర్ మంగళవారం రోజున గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబాన్ని బుధవారం రోజున హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించారు.చిత్రపటానికి పూలమాళ వేసి,నివాళులు అర్పించి,వారి కుటుంబనికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.వారి వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్,మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి,స్థానిక సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్ర ప్రసాద్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేష్,రాధాకృష్ణ,అవినాష్,వేణు తోపాటు కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో నూతన వధూవరులకు పుస్తె మట్టేలు అందజేత

**చిగురుమామిడి ఆగస్టు 26 (జనంసాక్షి):** మండలంలోని లంబడిపల్లె కరీంనగర్ డెయిరీ పాల ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వ ర్యంలో పాలు ఉత్పతి _దారులు



చందబోయిన మంజుల కుమార్తె వివాహానికి డెయిరీ తరుపున పుస్తె మట్టేలను బుధవారం అందజేసినట్లు ఆ డెయిరీ అధ్యక్షుడు చందబోయిన సంపత్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా సంపత్ యాదవ్ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా నిత్యం పనిచేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమములో అధ్యక్షులు చందబోయిన సంపత్,డైరక్టర్లు శ్యామకూర మోహన్ రెడ్డి,ఐరెడ్డి అనంత రెడ్డి,కర్ర అశోక్ రెడ్డి,చందబోయిన పరుశరాములు,చందబోయిన రాజు,చందబోయిన బాలయ్య,పింగళి రామ్ రెడ్డి, పాల ఉత్పత్తి దారులు శ్యామకూర సంపత్ రెడ్డి,ఐరెడ్డి రాజిరెడ్డి,కార్యదర్శి ఆది శ్రీకాంత్,టెస్టర్ జీల రేవంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి

**పెద్దపల్లి,ఆగస్టు 26(జనంసాక్షి)** : యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు అసెంబ్లీ, జిల్లా, మండల స్థాయి కమిటీలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి మిట్టపల్లి వెంకటేష్ సూచించారు . బుధవారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు క్యాంపు కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాలు, పార్టీ బలోపేతంపై సమావేశంలో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యకర్తలు ముందుండాలని వెంకటేష్ పిలుపునిచ్చారు. ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యాల నరేష్ ముదిరాజ్,మంథని అసెంబ్లీ అధ్యక్షుడు చీమల సందీప్, రాష్ట్ర కార్యదర్శి



మధుకర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రౌతు మనోజ్‌కుమార్, గుమ్మడి ప్రసాద్, పిరంగి రాజు, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఎంచర్ల తిరుమలేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఆయుభ్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రవణ్,మండల అధ్యక్షులు జడల రాజు,సిరిసెటి రాహుల్, ఒర్రె అజయ్ యాదవ్,దేవేందర్‌రెడ్డి, నాయకులు అరగొండ రాజ్‌కుమార్, వెలిశాల రాకేష్,రాకేష్ యాదవ్, గుర్రాల వాసు,అజయ్, పల్లెపు పూర్ణ, చొప్పరి కుమార్, గూడెపు సూర్యకిరణ్, అర్నకొండ సాగర్, పిల్లల వెంకటేష్, ఆకుల మనోజ్,గుర్రం అజయ్‌గౌడ్,ఉస్తెం వినయ్ కుమార్, కొరుకంటి హరికిషన్ ,మ్యాదగోని నవీన్,మోటం రాజశేఖం ్,మెరుగు అరుణ్‌కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 31

పెద్దపల్లి,ఆగస్టు 26(జనంసాక్షి) : జిల్లాలో చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని సమస్త మున్సిపల్ కమిషనర్లు, వార్డు ఆఫీసర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సమైక్య సంఘం అధ్యక్షులు, వివోఏలకు ఈ విషయమై స్పష్టతనిచ్చారు. చేయూత పెన్షన్ నమోదుకు చివరి తేదీ ఆగస్టు 31తో ముగుస్తుందని, అర్హులైన నితంతులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ వ్యాధిగ్రస్తులు ఎవరైనా ఉంటే వెంటనే గుర్తించాలని పేర్కొన్నారు.పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న



వారిని గుర్తించి , చేయనియెడల వారి దరఖాస్తును స్వీకరించి ఆన్‌లైన్ సైట్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ ప్రక్రియకు సంబంధించి మున్సిపాలిటీలలో వార్డు ఆఫీసర్లు, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. గడువు ముగిసిన తర్వాత జిల్లా కార్యాలయానికి సంబంధిత వార్డు, గ్రామం నుండి పెన్షన్ దరఖాస్తులు వస్తే, ఆయా అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలుఎవరైనా మీకు పెన్షన్ ఇప్పిస్తామని నమ్మబలికి మధ్యవర్తులు సంప్రదిస్తే, వారి ప్రలోభాలకు లోను కావద్దని, మీ దరఖాస్తుకు కావలసిన ధ్రువపత్రాలను జతపరిచి, నేరుగా మున్సిపాలిటీలో, వార్డు ఆఫీసర్‌కు, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని, జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

**ఎద్దపల్లి,ఆగస్టు 26(జనంసాక్షి)** : ముస్లిం ల ఆరాధ్య దైవం మహమ్మద్ ప్రవక్త (సల్లేవా సల్లం) పుట్టినరోజు వేడుకలను పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లిం సోదరులు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఎద్దపల్లి జిల్లా కేంద్రంలోని గత రెండు రోజులుగా ఎంబి గార్డెన్లో మర్కాజ్ మిలాత్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేశారు.అనంతరం బుధవారం రోజున మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి జామా మసీదు నుండి జండా చౌరస్తా, కమాన్,అయ్యప్ప టెంపుల్, బస్టాండ్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జామా మసీదు మౌలానా మహమ్మద్ అజీముద్దీన్ అహ్మద్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధనలు ప్రపంచశాంతికి ఉపయోగపడ్డాయని,నేటి యువత చెడు అలవాట్లకు లోను కాకుండా, మహమ్మద్ ప్రవక్త చూపిన బాటలో నడచి, కన్న తల్లిదండ్రులకు ,సమాజానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మర్కాజ్ మిలాద్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు ,అధిక సంఖ్యలో యువకులు, చిన్నపిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.








## మంచరామిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**సుల్తానాబాద్,ఆగస్టు 26(జనంసాక్షి) :**
మండలంలోని మంచరామి గ్రామంలో ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు పాల్గొని ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

## ఆగో మోర్ ప్రెస్ సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్,ఆగస్టు 26(జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని బస్టాండు సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆగో మోర్ ఫ్రెష్ సూపర్ మార్కెట్ ను మంగళవారం ప్రభుత్వవిప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తో పాటు బుర్ర సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## మెడిప్లేస్ మెడికల్ షాపును ప్రారంభించిన ప్రభుత్వ విప్ విజయ రమణారావు

**ఎలిగేడు,ఆగస్టు 26(జనంసాక్షి) :**
మండల కేంద్రంలో బుధవారం మెడిప్లేస్ మెడికల్ షాపును ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణా రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా మెడికల్ షాపు నిర్వాహకులు,స్థానిక ప్రజలు ఎమ్మెల్యే విజయరమణా రావుకు స్వాగతం పలికి,శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మెడిప్లేస్ మెడికల్ షాపు అందుబాటులోకి రావడం వల్ల మండల కేంద్రం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అవసరమైన మందులు,ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులు సులభంగా అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో స్థానికంగానే మందులు లభించడం మండల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన మందులు ,మెరుగైన సేవలను అందిస్తూ మెడిప్లేస్ ను అభివృద్ధి చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఎలిగేడు మండల కేంద్రానికి మరో ఆరోగ్య సేవా కేంద్రం అందుబాటులోకి రావడం ప్రజలకు ప్రయోజనకరమైన పరిణామంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమములో స్థానిక సర్పంచ్ కప్పల ప్రవీణ్,సింగిల్ విండో చైర్మెన్ సామ రాజేశ్వర రెడ్డి,ఉప సర్పంచ్ నరేష్,నాయకులు మనోహర్ రావు,బూర్ల సత్యనారాయణ,తాటిపెల్లి రమేష్,బోగే సతీష్,మహిళలు,యువకులు,ప్రజలు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల కు మంగళం పాడడానికి అక్షయ ఫౌండేషన్ వారితో ప్రభుత్వం సీక్రెట్ ఒప్పందం

- స్కీం వర్కర్స్ ని ఇంటికి ప్పంపడమేనా ప్రభుత్వ లక్ష్యం
- మధ్యాహ్న భోజన కార్మికుల ఉపాధి భద్రతపై ఏఐటీయూసీ ఉద్యమాలు
- ఏఐటీయూసీ పెద్దపల్లిడిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ స్పష్టం

**సుల్తానాబాద్,ఆగస్టు 26 (జనంసాక్షి) :**



ఆధునిక టెక్నాలజీ అధునాతన పరికరాల పేరుతో గంటకు పదివేల ఇడ్లీలు మూడువేల దోశలు అంటూ పెద్దపెల్లి జిల్లా మంథని మార్కెట్ యార్డులో నెలకొల్పిన అధునాతన కిచెన్ టెక్నాలజీని ఏఐటియుసి స్వాగతిస్తుందని. అదేవిధంగా ఒక్కోటెక్నాలజీ వచ్చిందని మధ్యాహ్న భోజన కార్మికుల ఉపాధి భద్రతకు భంగం కలిగితే ఏఐటీయూసీ సమరసిల పోరాటాలకు వెళ్లాల్సి వస్తుందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులఉద్యోగ భద్రత పై పోరాటాల రూపకల్పనకు ఐక్య పోరాటాలు చేస్తామని ప్రభుత్వం వెంటనే క్లారిటీ భరోసా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు

## కొనరావుపేట అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

### కేంద్రమంత్రి బండికి కొనరావుపేట మండల శాఖ అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ బీజేపీ ప్రతినిధి బృందం వినతి

**కోనరావుపేట(జనంసాక్షి):**



కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌ను కొనరావుపేట మండల బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొనరావుపేట మండల కేంద్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులపై, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై కేంద్ర మంత్రితో చర్చించారు.మండలంలో ప్రధానంగా తాగునీటి సరఫరా, సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుతో పాటు, రైతులు, మరియు విద్యార్థ సామాన్య ప్రజల ప్రయోజనార్థం చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకుకేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని నాయకులు వినతిపత్రం అందజేశారు.మండల సమస్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. కొనరావుపేట మండల సమగ్ర అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని, సంబంధిత అధికారులతో మాట్లాడి నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే సమస్యల పట్ల చొరవ చూపిన కేంద్ర మంత్రికి ప్రతినిధి బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.కార్యక్రమంలో (బీజేపీ మండల శాఖ అధ్యక్షులు, ధర్మారం సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, అజ్మీరా తండా సర్పంచ్ అజ్మీరా జయరామ్, మాజీ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్, బీజేపీ ఉపాఅధ్యక్షుడు ఎడ్ల సుధాకర్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు చింతల పరశురాం, మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ, ఎస్టీ మోర్చా అధ్యక్షులు అజ్మీరా వినోద్, ముల్కపేట వార్డు సభ్యురాలు అరె రేణుక, కొనరావుపేట 2వ వార్డు సభ్యురాలు చోటపెల్లి సరళ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## 'ఖని'లో మిలాద్-ఉన్-నబీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**



మహ్మద్ ప్రవక్త సల్లెవలె వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్-ఉన్-నబీ పండుగ సందర్భంగా తన్ జీమ్ అహెలే సున్నత్ వల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని గాంధీనగర్‌లోని నురాని మదర్సా నుంచి గాంధీనగర్, కళ్యాణ్‌నగర్,రీగల్ షూ మార్ట్ మీదుగా చౌరస్తా వరకు ఊరేగింపు నిర్వహించారు.ఈ ఊరేగింపును కాంగ్రెస్ నాయకుడు బాబర్ సలీంపాషా ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా బాబర్ సలీంపాషా మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త ఐకమత్యం, సోదర భావం, ధర్మ మార్గంలో నడవడం, జీవన విధానంపై చేసిన మార్గదర్శనం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.గోదావరిఖని చౌరస్తాలో జరిగిన సమావేశంలో తమ్ అధ్యక్షులు షేక్ హాజి అలీ మాట్లాడుతూ ప్రవక్త చూపిన మార్గంలో నడవాలని,ప్రవక్త ఒక్క ముస్లింలకే కాదు ఆయన ప్రపంచం మొత్తానికి ఆదర్శ ప్రాయంగా నిలిచారని చెప్పారు.ప్రవక్త అనంత కరుణామయుడని, విశ్వశాంతి నిమిత్తం అల్లాహ్ ప్రవక్తను ఆఖరి ప్రవక్తగా ఎంపిక చేసినట్టు చెప్పారు.అనంతరం చౌరస్తాలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో మసీదు అధ్యక్షులు షేక్ అలీ, రియాజ్ బేగ్, సర్వర్ హుస్సేన్, ఖాసీం,తన్జమ్ ప్రధాన కార్యదర్శి మీర్ జాకీర్, యాకూబ్, హుస్సేన్ చిస్తి, సయ్యద్ జాని, హుస్సేన్ (బాజీ), ఖలీమ్, మీర్ ఫయాజ్, మొబిన్, ఉమర్, షాన్వాజ్, తాజ్, సయ్యద్ జానీ, సర్దార్, సలీం, మొయిన్,గౌస్‌బాబా,అఫ్రోజ్, అఫ్జల్, ఆఫ్రిది, ఇషాంత్, రహమాన్,అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.



## ఘనంగా సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి జడల శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

**వీణవంక ఆగస్టు 26(జనంసాక్షి)**
వీణవంక మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి జడల శ్రీకాంత్ 40 వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారి అభిమానులు మాట్లాడుతూ జడలశ్రీకాంత్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు మరిఎన్నో జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని వారు కోరారు. గ్రామానికి, మండల ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారికి జన్మదిన వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అభిమానులు,తోటి క్లాస్మెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మిత్రులు



**కోనరావుపేట(జనంసాక్షి):**
కోనరావుపేటకు చెందిన బొల్లె ప్రశాంత్ కుటుంబానికి అతడి గల్ఫ్ మిత్రులు రూ.93వేల ఆర్థిక సహాయం 50కేజీల బియ్యం అందజేశారు. భవిష్యత్‌లో తమ మిత్రుడి కుటుంబానికి ఎటువంటి సహాయమైన అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్గం అశోక్, దుర్ల రవి, గొట్టె భూపతి, గొట్టె దము, గొర్రె నవీన్, బోయిని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## స్ఫూర్తి బిజినెస్ ఫ్యామిలీస్ క్లబ్ అన్నదాన కార్యక్రమం..

**గోదావరిఖని, జనంసాక్షి :**



స్థానిక స్ఫూర్తి బిజినెస్ ఫ్యామిలీస్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ తొలి సేవా కార్యక్రమంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సుమారు 300 మందికి బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 'అన్నదానం మహాదానం' అనే స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులు, వారి సహాయకులు, నిరుపేదలు, అవసరమైన వారికి భోజనం అందించారు.ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ స్నేహం,సేవ,సమాజ శ్రేయస్సు అనే లక్ష్యాలతో స్ఫూర్తి బిజినెస్ ఫ్యామిలీస్ క్లబ్‌ను ఏర్పాటు చేశామని,సమాజానికి తమ వంతు సేవ అందించడంలో భాగంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. క్లబ్‌కు ఇది తొలి సేవా కార్యక్రమం కావడంతో సభ్యులందరూ ఐకమత్యంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భవిష్యత్తులో కూడా సమాజానికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి బిజినెస్ ఫ్యామిలీస్ క్లబ్ సభ్యులు,స్ఫూర్తి సభ్యుడు, కార్పొరేటర్ చిదురాల నాగరాజు,అప్పాల విలాస్, కొలిపాక సతీష్, చింతకింది కృష్ణ, గునిశెట్టి గణేష్, జూలురి సతీష్,ఎస్.బాలకృష్ణ,ఆర్.భాస్కర్,ఏ.జగన్, ఇ.రాజేందర్, ఆర్.తిరుపతి , ఏ.శ్రీనివాస్, ఏ.ప్రసాద్,జె.రాజు, తదితరులు పాల్గొన్నారు.